# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దినపత్రిక

సంపుటి : 02 సంచిక : 91 బుధవారం 31-12-2025 పేజీలు : 4 వెల : 4/-

Website:- https://www.crimecounter.in/



క్రైమ్ కౌంటర్ News ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలంగాణ సూర్యాపేట్ జిల్లా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

రిపోర్టర్లు కావలెను

- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


## తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా...



తాండ్ర గ్రామ సర్పంచ్ కాయితి ఆశాదీప్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక...

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి తెలంగాణ: – తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు గా నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం లోని తాండ్ర గ్రామ సర్పంచ్ కాయితి ఆశాదీప్ రెడ్డి హైదరాబాద్ లో మంగళవారం రోజు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర నూతన సర్పంచ్ ల సమావేశం లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు,రాష్ట్రం లోని అన్ని గ్రామాల సర్పంచులు ఏకాభిప్రాయంతో ఆయనను సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు,ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు భారీ సంఖ్యలో పాల్గొని తమ మద్దతును ప్రకటించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ ల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సౌదని భూమన్న యాదవ్ నియామక పత్రం అందించారు,అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆశాదీప్ రెడ్డి మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న రాష్ట్రంలోని అన్ని గ్రామాల సర్పంచులకు కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రంలోని ప్రతి గ్రామం సమగ్ర అభివృద్ధి సాధించేలా సర్పంచులందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. గ్రామాల మధ్య సమన్వయం పెంచి, స్థానిక సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో సర్పంచుల సంఘం కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు.గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ముఖ్యంగా తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, విద్యుత్ సరఫరా, పాఠశాలలు, ఆరోగ్య సదుపాయాల వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని వెల్లడించారు. గ్రామపంచాయతీలకు సంబంధించిన నిధుల కేటాయింపులు, అభివృద్ధి పనుల అమలులో ఎదురయ్యే సమస్యలను సమిష్టిగా పరిష్కరించేందుకు సర్పంచులందరితో కలిసి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా సర్పంచులందరూ సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా, రాజకీయాలకు అతీతంగా సర్పంచుల సంఘాన్ని బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని ఆశాదీప్ రెడ్డి స్పష్టం చేశారు.

## డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్, సైబరాబాద్ సీపీగా బాధ్యతలు స్వీకరించారు..

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి సైబరాబాద్: – డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్, 2005 బ్యాచ్ అధికారి, మంగళవారం 30.12.2025 సైబరాబాద్ పోలీస్ కమిషనర్గా బాధ్యతలు స్వీకరించారు. అవినాష్ మొహంతి స్థానంలో ఆయన నియమితులయ్యారు, ఇది నాయకత్వ పరివర్తనకు గుర్తుగా నిలిచింది. గతంలో ఆయన ఐజీపీ, ప్రొవిజనింగ్ మరియు లాజిస్టిక్స్, పోలీస్ ట్రాన్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్, ఐజీపీగా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వర్తించారు.బాధ్యతలు స్వీకరించిన తర్వాత డాక్టర్ రమేష్ మాట్లాడుతూ, సైబరాబాద్ పోలీసుల ప్రధాన బాధ్యత చట్ట పాలనను కాపాడటం మరియు అన్ని పౌరులకు నిష్పాక్షికంగా మరియు న్యాయంగా వ్యవహరించడం, వృత్తి నైపుణ్యం, పారదర్శకత మరియు ప్రజలపై దృష్టి సారించడం అని అన్నారు. ప్రజలకు సురక్షితమైన మరియు భద్రమైన వాతావరణాన్ని నిర్ధారించడానికి అన్ని పోలీసు కార్యకలాపాలలో శాంతిభద్రతలను కాపాడటం ప్రాథమిక దృష్టిగా ఉంటుందని ఆయన నొక్కి చెప్పారు. ట్రాఫిక్ నిర్వహణను కూడా ఆయన కీలక ప్రాధాన్యతగా ఎత్తిచూపారు, మద్యం సేవించి వాహనాలు నడపడం కోసం క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. రాబోయే నూతన సంవత్సర వేడుకలకు సంబంధించి, సంఘటనలు మరియు ప్రమాదాలు లేని ఉత్సవాలను నిర్ధారించడానికి ఆయన మార్గదర్శకాలను జారీ చేశారు, అదే సమయంలో అన్ని పోలీసింగ్ కార్యకలాపాలలో పౌరుల అభిప్రాయాన్ని చురుకుగా పరిగణించాలని పోలీసులను ప్రోత్సహించారు.



## కోదాడలో బాంబ్ స్క్వాడ్ తనిఖీలు.



ముక్కోటి ఏకాదశి సందర్భంగా తనిఖీలు.

ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు గురికావద్దు.


క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, డిసెంబర్ 30 ( గురునాథం జిల్లా బ్యూరో ) ముక్కోటి ఏకాదశి పర్వదినం,రాబోయే నూతన సంవత్సర వేడుకల (డిసెంబర్ 31) నేపథ్యంలో కోదాడ పోలీసులు పట్టణంలో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో బాంబ్ స్క్వాడ్ బృందం పట్టణంలోని రద్దీ ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించింది. స్థానిక బస్టాండ్, కూరగాయల మార్కెట్, ప్రధాన దేవాలయాల్లో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ సోదాలు నిర్వహించినట్లు ఎస్సై తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## వేలాది కళ్ళల్లో వెలుగులు నింపుతూ...



పేద కుటుంబాలకు పెద్ద కొడుకులా" నిలుస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి రంగారెడ్డి జిల్లా మాడుగుల:- మాడుగుల మండలంలో "143 మంది కంటి శుక్లాల పేషెంట్లకు ఆపరేషన్లు పూర్తి చేసి విజయవంతంగా" ముగిసిన - "సుంకిరెడ్డి నాల్గవ(4వ)కంటి వైద్య శిభిరం.గత తొమ్మిది రోజులుగా మాడుగుల మండల ప్రజలకు నిర్విరామ సేవలు అందించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి శంకర నేత్రాలయ చెన్నై వారిచే ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిభిరం.తొమ్మిది రోజుల శిబిరానికి..5,500 మందికి పైగా శిబిరానికి హాజరవ్వగా,3,800 మందికిపైగా ఉచిత కంటి పరీక్షల నిర్వహణ,2,600 పైగా ఉచిత కంటి అద్దాల పంపిణీ,143 మంది కంటి శుక్లాల పేషెంట్లకు విజయవంతంగా అపట్లేషన్లు పూర్తి,ఈ సందర్భంగా ముగింపు వేడుకకు హాజరైన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ..ఐక్యత ఆరోగ్య భరోసా అనే కార్యక్రమంలో బాగంగా మేము నియోజకవర్గ వ్యాప్తంగా మూడు ఉచిత ఐ క్యాంప్ లు పూర్తి చేసుకొని,నాల్గవ క్యాంప్ మాడుగులలోగ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో సౌకర్యవంతంగా ఏర్పాటు చేసి,అవసరమైన వారికి కంటి అద్దాలు మరియు ఖర్చుతో కూడుకున్న కంటి ఆపరేషన్లు ఉచితంగా అందించి,వారికి నిరుపేదలకు కంటి ఆరోగ్యం పై అవగాహన కల్పిస్తూ వారికి భరోసానివ్వడమే ధ్యేయంగా ముందుకు సాగామని, ఇప్పటి వరకు నియోజక వర్గ వ్యాప్తంగా



568 మందికి విజయవంతంగా కంటి శుక్లాల ఆపరేషన్లు పూర్తి చేశామని,10వేల మందికిపైగా ఉచితంగా కంటి అద్దాల, పంపిణీ చేశామని,మా ఈ క్యాంప్ ను సద్వినియోగం చేసుకున్న మాడుగుల మండల మరియు పరిసర ప్రాంత ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ,ప్రతి వ్యక్తికీ దాదాపు కంటి సమస్యను తీర్చే ప్రయత్నం చేశామని మా ఈ ప్రయత్నం విజయవంతం అయ్యిందని భావిస్తూ,మా సేవలు ఇలాగే కొనసాగుతాయని ప్రతి పేదవాడికి వైద్యం అనేది భారం కావొద్దని అందుకు తగ్గట్టుగా మేము మరిన్ని కార్యక్రమాలతో ముందుకు సాగుతామని తెలియజేశారు.ఈ సందర్భంగా.కంటి వైద్య శిభిరం సేవలు వినియోగించుకున్న ప్రజలు మాట్లాడుతూ..ఇంత గొప్ప కార్యక్రమాన్ని మాడుగుల మండలంలో ఏర్పాటు చేసి మా కంటి సమస్యలను తీర్చి,మాకు చూపును అందించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ,మాకు పెద్ద కొడుకుల అన్ని తానై వారి ఆపరేషన్లు చేయించాడని జీవితాంతం సుంకిరెడ్డి సేవను మరువబోమని,వారికి ఎల్లపుడు తోడుగా ఉంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి & సుంకిరెడ్డి సుభాషిణి తో పాటుశంకర నేత్రాలయ వైద్యులు డా. ఆర్తీ రాజ్ కుమార్ మరియు రాజీవ్ కుమార్ ఇంచార్జ్ బాను ప్రకాష్ రెడ్డి మరియు ఐక్యత మాడుగుల ఇంచార్జ్ సూదిని జైపాల్ రెడ్డి, సభ్యులు నాగిళ్ళ శివ, ఎరుకలి శివ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలి.










- విద్యార్థులు జాతీయ స్థాయి ర్యాంకులు సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలి.
- పట్టణ ప్రాంతంలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ఎన్ ఆర్ ఎస్ అకాడమీ.
- అకాడమీ తరుపున స్కూల్ స్థాపించడం అభినందనీయం.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, డిసెంబర్ 30 ( గురునాథం జిల్లా బ్యూరో)ప్రస్తుత సమాజంలో విద్యార్థులకు ఇంటర్మీడియట్ కోర్సు కీలకమని, ఆ సమయంలో విద్యార్థులు పట్టుదలతో చదివి ర్యాంకులు సాధించి వారి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సీ.బీ.ఐ. మాజీ జాయింట్ డైరెక్టర్ వి.వీ. లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని ఆర్ ఎస్ వీ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఎన్.ఆర్.ఎస్. ఐ.ఐ. టీ. మరియు మెడికల్ అకాడమీ 3వ వార్షికోత్సవ వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సూర్యాపేట జిల్లా కోదాడ వంటి పట్టణ ప్రాంతాలలో చదివే విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్య అందించి, వారిని జాతీయ స్థాయి ర్యాంకర్లుగా తయారుచేస్తున్న ఎన్.ఆర్. ఎస్. అకాడమీ కృషి అభినందనీయమన్నారు. ప్రతిభ ఉన్నప్పటికీ రూరల్ ప్రాంత విద్యార్థులు సరైన ఫౌండేషన్, కమ్యూనికేషన్ స్కిల్స్ లేక ఇంటర్మీడియట్ లో రాణించలేక పోతున్నారన్నారు. దీనిని అధిగమించేందుకు వచ్చే విద్యా సంవత్సరంలో ఎన్ ఆర్ ఎస్ ఫౌండేషన్ స్కూల్ స్థాపించడం హర్షణీయమన్నారు. 8వ తరగతి నుండి ఐఐటీ, నీట్ లకు ఫౌండేషన్ క్లాసులు నిర్వహించి విద్యార్థులను జాతీయ స్థాయి ర్యాంకర్లుగా మార్చేందుకు, వారు జీవితం లో ఉన్నత స్థాయిలో రాణించేందుకు చేస్తున్న ఈ ప్రయత్నం విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థులు తాము చదువున్న విద్యా సంస్థ కు అతిథిగా వెళ్ళడం గొప్ప విషయమని, దానిని విద్యార్థులు సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అకాడమీ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి మాట్లాడుతూ, తమ సంస్థ ఆవిర్భావం, దానికి గల కారణాలు, సంస్థ లక్ష్యాల గురించి వివరించారు. గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన తాను సరైన ఫౌండేషన్ లేక పడిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించేందుకు ఈ అకాడమీ ఏర్పాటు చేశామని, అదే విధంగా స్కూల్ ను స్తాపిస్తున్నట్లు తెలిపారు. తమ లక్ష్యాలు సాధించేందుకు తమకు సహకరిస్తున్న విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, లెక్చరర్లకు, సిబ్బందికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నూతనంగా స్థాపించే ఎన్. ఆర్. ఎస్ స్కూల్ లోగో లను లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అకాడమీ అడ్వైజరీ చైర్మన్ రవిశంకర్ రెడ్డి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, అకాడమీ కరస్పాండెంట్ వేణుగోపాల్ రావు, అకడమిక్ అడ్వైజర్ మైనం రామయ్య, ప్రిన్సిపాల్ గంధం వెంకటరమణ (జీ వీ), వైస్ ప్రిన్సిపాల్ పీ. నాగేశ్వర రావు(పీ ఎన్ ఆర్), ఏ వో లు మౌనిక, పీ ఆర్ వో మల్లికార్జున్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పూజలు మరియు అన్నదాన కార్యక్రమం.

- శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో అభిషేకాలు, ఆకు పూజలు మరియు అన్నదాన
- కార్యక్రమం.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, చిలుకూరు. డిసెంబర్ 30 ( గురునాథం జిల్లా బ్యూరో) సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండలం చిలుకూరు గ్రామంలో కొన్ని శతాబ్దాలుగా కొలువై ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో శుభ మంగళవారం 2025 ,డిసెంబర్ నెల చివర ది.30-12-2025 న పుష్యమాసంలో 2 వ మంగళవారం , వైకుంఠ ఏకాదశి ( ముక్కోటి ఏకాదశి ) పర్వదిన సందర్భంగా శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం ఉత్తర ద్వార దర్శనం ద్వారా శ్రీ అభయాంజనేయ స్వామి వారి దివ్య దర్శనం చేసుకొన్నారు. చిలుకూరు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దివ్య దర్శనం చేసుకుని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ శ్రీ రామ జయ రామ జయ జయ రామ అంటూ స్మరిస్తూ మొక్కలు తీర్చుకుంటూ, స్వామి వారి కి ప్రత్యేక అభిషేకాలు, ఆకు పూజలు చేశారు. ఆలయం అర్చకులు భక్తులు చేత ప్రత్యేకంగా శ్రీ సుబ్రహ్మణ్య స్వామి, ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు ఆకు పూజలు నిర్వహించారు. తదనంతరం అన్నదానం కార్యక్రమంనకు దాతలు, చింతల పాలెం మండలం, వజినేపల్లి గ్రామం వాస్తవ్యులు శ్రీ ఉండేల నాగిరెడ్డి -లక్ష్మీ దంపతులు, 5116/- రూపాయలు ఆర్థిక సహాయం చేసారు. భక్తులుకుఆలయం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇట్టి అన్నదానం కార్యక్రమంలో ఆలయం చైర్మన్ శ్రీ కొడారు వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ మాదారపు లక్ష్మయ్య, కట్టెకోల చంద్రయ్య, చలమయ్య గారి శ్రీను, బొమ్మిరెడ్డి సమ్మిరెడ్డి, గోపయ్య, వీరభద్రం, రోజా భవానీ, లక్ష్మీ లావణ్య మంగమ్మ పద్మ, తదితరులు పాల్గొన్నారు.


2 లో

# పూజలు మరియు అన్నదాన కార్యక్రమం.





- శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో అభిషేకాలు, ఆకు పూజలు మరియు అన్నదాన
- కార్యక్రమం.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, చిలుకూరు. డిసెంబర్ 30 ( గురునాథం జిల్లా బ్యూరో) సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండలం చిలుకూరు గ్రామంలో కొన్ని శతాబ్దాలుగా కొలువై ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో శుభ మంగళవారం 2025 ,డిసెంబర్ నెల చివర ది.30-12-2025 న పుష్యమాసంలో 2 వ మంగళవారం , వైకుంఠ ఏకాదశి ( ముక్కోటి ఏకాదశి ) పర్వదిన సందర్భంగా శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం ఉత్తర ద్వార దర్శనం ద్వారా శ్రీ అభయాంజనేయ స్వామి వారి దివ్య దర్శనం చేసుకొన్నారు. చిలుకూరు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దివ్య దర్శనం చేసుకుని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ శ్రీ రామ జయ రామ జయ జయ రామ అంటూ స్మరిస్తూ మొక్కలు తీర్చుకుంటూ, స్వామి వారి కి ప్రత్యేక అభిషేకాలు, ఆకు పూజలు చేశారు. ఆలయం అర్చకులు భక్తులు చేత ప్రత్యేకంగా శ్రీ సుబ్రహ్మణ్య స్వామి, ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు ఆకు పూజలు నిర్వహించారు. తదనంతరం అన్నదానం కార్యక్రమంనకు దాతలు, చింతల పాలెం మండలం, వజినేపల్లి గ్రామం వాస్తవ్యులు శ్రీ ఉండేల నాగిరెడ్డి -లక్ష్మీ దంపతులు, 5116/- రూపాయలు ఆర్థిక సహాయం చేసారు. భక్తులుకు ఆలయం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇట్టి అన్నదానం కార్యక్రమంలో ఆలయం ఛైర్మన్ శ్రీ కొడారు వెంకటేశ్వర్లు, వైస్ ఛైర్మన్ మాదారపు లక్ష్మయ్య, కట్టెకోల చంద్రయ్య, చలమయ్య గారి శ్రీను, బొమ్మిరెడ్డి సమ్మిరెడ్డి, గోపయ్య, వీరభద్రం, రోజా భవానీ, లక్ష్మీ లావణ్య మంగమ్మ పద్మ, తదితరులు పాల్గొన్నారు. తదుపరి ఆలయం సంప్రదాయం ప్రకారం అన్నదానం చేయించిన భక్తులకు స్వామి వారి దివ్య ఆశీస్సులతో, మెమోంటోతో సన్మానం చేసి ఆశీర్వాదం అందజేసారు. అలాగే ఆలయం కమిటీ ఛైర్మన్ శ్రీ కొడారు వెంకటేశ్వర్లు, తల్లి పున్నమ్మ ఆలయానికి ఒక టెంట్ మరియు 11 కుర్చీలు, అందజేసారు. ఇట్టి కార్యక్రమం లో ఆలయం ఛైర్మన్ కమిటీ సభ్యులు , గ్రామస్తులు, కోదాడ, హుజూర్ నగర్, చుట్టు పక్కల గ్రామాల ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దివ్య దర్శనం చేసుకుని అన్న ప్రసాదం స్వీకరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దివ్య దర్శనం చేసుకుని అన్న ప్రసాదం స్వీకరించారు.

# సాయి మందిరంలో ప్రత్యేక పూజలు.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, నల్లబండగూడెం. డిసెంబర్ 30 ( గురునాథం జిల్లా బ్యూరో ) సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మండలం నల్లబండగూడెంలో సాయి మందిరంలో ముక్కోటి ఏకాదశ పండుగ సందర్భంగా దేవాలయ చైర్మన్ నల్లపాటి నరసింహారావు ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి పండుగ సందర్భంగా భక్తులకు ప్రత్యేకంగా ఉత్తర ద్వారా దర్శనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాతగా వ్యవహరిస్తూ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం దేవాలయ చైర్మన్ నల్లపాటి నరసింహారావు అన్నదాతలను ఘనంగా సన్మానించి మాట్లాడారు. ప్రతి గురువారం సాయి మందిరంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని, అన్నదానానికి సహకరిస్తున్న దాత లకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఒక్కవంతుల అర్చకులు సాయి శర్మ తదితరులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్సీ కవిత పర్యటనను విజయవంతం చేయాలి.



- జనవరి 4న కోదాడ నియోజకవర్గంలో జాగృతి అధ్యక్షురాలు కవిత పర్యటన.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, డిసెంబర్ 30 ( గురునాథం జిల్లా బ్యూరో )జనవరి 4న కోదాడ నియోజకవర్గంలో ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పర్యటన చేపట్టనున్న నేపథ్యంలో ఆ పర్యటనను విజయవంతం చేయాలని సూర్యాపేట జిల్లా జాగృతి నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్‌లో మీడియా మిత్రుల సమావేశాన్ని నిర్వహించి వివరాలు వెల్లడించారు.ఈ సందర్భంగా జాగృతి నాయకులు మాట్లాడుతూ, కోదాడ నియోజకవర్గంలో అనేక సమస్యలు ఉన్నప్పటికీ ఇప్పటివరకు వాటిని పరిష్కరించేందుకు ఎవరూ పట్టించుకోలేదని విమర్శించారు. రైతులు, మహిళలు, యువత, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జనవరి 4న గ్రామ గ్రామానికీ వెళ్లి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వారి తరఫున పోరాడేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ పర్యటన ద్వారా ప్రజల గొంతుకగా జాగృతి నిలుస్తుందని పేర్కొన్నారు. అందువల్ల కోదాడ నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కవితక్క పర్యటనను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకులు భూక్య సంజు నాయక్, తెలంగాణ జాగృతి సూర్యాపేట జిల్లా ఇన్చార్జి కందుల మధు, జితేందర్, గోపి, నరసింహ,నరేందర్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# జీవో 252లో కొన్ని సవరణలు చేయండి




మంత్రి పొంగులేటికి టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందం అభ్యర్థన. క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, డిసెంబర్ 30 ( గురునాథం జిల్లా బ్యూరో )జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డుల విషయంలో, కొత్త మార్గదర్శకాలతో ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన జీవో 252లో కొన్ని సవరణలు చేపట్టాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) కోరింది. మంగళవారం నాడు టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ, సమాచార మరియు పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి జీవో పై చర్చించడంతో పాటు వినతి పత్రాన్ని అందించింది. ఈ సందర్భంగా విరాహత్ అలీ మాట్లాడుతూ, ఇటీవల జరిగిన తమ సంఘం ముఖ్యుల సమావేశం, 252జీవో ను క్షుణ్ణంగా అధ్యయనం చేసి, జర్నలిస్టుల నుండి వ్యక్తం అవుతున్న అభ్యంతరాలు, జీవో లో లోటుపాట్లపై చర్చించి, కొన్ని సవరణలు అవసరమనే అభిప్రాయానికి వచ్చినట్లు మంత్రితో తెలిపారు. గతంలో అక్రెడిటేషన్ కార్డులతో డెస్క్ జర్నలిస్టులందరికీ కాకుండా కొందరికి మాత్రమే న్యాయం జరిగేదని, ప్రస్తుతం అలా కాకుండా బస్ పాస్ లతో సహా ప్రభుత్వం కల్పించే ప్రతి సంక్షేమ పథకం రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టులనే తేడా లేకుండా, ఎలాంటి వివక్ష లేకుండా ప్రతి డెస్క్ జర్నలిస్టుకు వర్తింపజేసేలా జీవో లో సవరించాలని ఆయన కోరారు. కేబుల్ టీవీ ఛానెల్స్ కు సంబంధించి, జీవో లో పేర్కొన్న అస్పష్టతను సరిచేయాలన్నారు.గ్రేటర్ హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రధాన నగరాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు మండలానికి ఒకటి కాకుండా, సదరు మండలంలో ప్రధాన డేట్ లైన్ లను గుర్తించి, వాటి ప్రకారం అక్రెడిటేషన్ కార్డులు జారీ చేసేందుకు జీవో ను సవరించాలని కోరారు. చిన్న పత్రికలకు సర్క్యులేషన్ ఆధారంగా జిల్లాల్లో కూడా అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలన్నారు.ప్రధాన పత్రికలు, శాటిలైట్ న్యూస్ ఛానెల్స్ కు కార్డుల కుదింపు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు, వీడియో జర్నలిస్టులకు, కెమెరా జర్నలిస్టులకు వారి కార్యాలయాల సిఫారసుల మేరకు అందరికీ అక్రెడిటేషన్ కార్డులు జారీ అయ్యేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో ఉర్దూ అధికార భాషా కనక, ఇతర భాషల సర్క్యులేషన్ లతో, గ్రేడింగ్ లతో వాటిని పోల్చకుండా, ఉర్దూ పత్రికలు సర్క్యులేట్ అవుతున్న ప్రాంతాలను గుర్తించి, ప్రత్యేక కేటగిరి క్రింద జిల్లా, మండల స్థాయిల్లో ఉర్దూ జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చేలా జీవో లో పొందుపర్చాలని కోరారు.వెటరన్, ఫ్రీలాన్స్ జర్నలిస్టులు అక్రెడిటేషన్ కార్డులు పొందడానికి, జీవో లో పేర్కొన్న వృత్తి అనుభవాన్ని కొంత తగ్గిస్తూ సవరించాలని మంత్రిని ఆయన కోరారు. టీయూడబ్ల్యూజే అభ్యర్థనపై మంత్రి శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ, త్వరలో జర్నలిస్టు సంఘాల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించి, ఏమైనా లోటుపాట్లుంటే సరిచేసుకుందామని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్కూరి రాములు, రాష్ట్ర కార్యదర్శులు కె. శ్రీకాంత్ రెడ్డి, వి.యాదగిరి, రాష్ట్ర కోశాధికారి యం.వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రాజేష్, ఎం.డి.గౌస్, హెచ్.యూ.జే అధ్యక్షుడు శంకర్ గౌడ్, రాష్ట్ర చిన్న, మధ్య తరగతి పత్రికల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్ తదితరులు ఉన్నారు.టీయూడబ్ల్యూజే సూచనలను పరిశీలిస్తాం.జీవో 252పై తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం లిఖిత పూర్వకంగా చేసిన సూచనలను పరిశీలిస్తామని, మంగళవారం నాడు సచివాలయంలో తనను కలిసిన టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి రాష్ట్ర సమాచార మరియు పౌర సంబంధాల శాఖ కమిషనర్ ప్రియాంక హామీ ఇచ్చారు. అసెంబ్లీ సమావేశాల తర్వాత సమావేశాన్ని నిర్వహించి జర్నలిస్టు సంఘాల అభిప్రాయాలు స్వీకరిస్తామన్నారు.

# వాయిలసింగారంలో బిఆర్ఎస్ జోరు.




- గెలిచిన వార్డు మెంబర్లకు ఘన సన్మానం.
- పార్టీ బలోపేతానికి కృషి చేయాలి.
- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్.

క్రైం కౌంటర్ న్యూస్ అనంతగిరి. డిసెంబర్ 30 ( గురునాథం జిల్లా బ్యూరో) సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం అనంతగిరి మండలం వాయిలసింగారం గ్రామంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలుపొందిన వార్డు సభ్యులకు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ నేత బొల్లం మల్లయ్య యాదవ్ ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరవ వార్డు నుంచి దేవులపల్లి నాగరాజు, ఏడవ వార్డు నుంచి బొడ్డుపల్లి ప్రవీణ్ విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో బీఆర్ఎస్ పార్టీపై ప్రజలకు ఉన్న విశ్వాసానికి ఈ ఫలితాలే నిదర్శనమని అన్నారు. వాయిలసింగారం గ్రామంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలందరికీ ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కోదాడ నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి గెలిచిన సర్పంచులు, వార్డు సభ్యులను ప్రత్యేకంగా గుర్తు చేస్తూ, భవిష్యత్తు పూర్తిగా బీఆర్ఎస్ పార్టీకే చెందిందని బొల్లం మల్లయ్య యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలు ఎవ్వరూ కూడా ఎలాంటి బెదిరింపులకు, ప్రలోభాలకు లోనుకాకుండా పార్టీతో కలిసి నిలవాలని పిలుపునిచ్చారు.రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ఇప్పటి నుంచే కసరత్తు చేయాలని సూచించారు. పార్టీ కార్యకర్తలను ఎవరైనా బెదిరించినా లేదా ప్రలోభాలకు గురిచేసేందుకు ప్రయత్నించినా వెంటనే పార్టీ నాయకత్వానికి తెలియజేయాలని అన్నారు.దేవులపల్లి నాగరాజు, బొడ్డుపల్లి ప్రవీణ్‌లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతూ, వాయిలసింగారం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీని మరింత ముందుకు తీసుకువెళ్లి బలోపేతం చేయడానికి కృషి చేయాలని సూచించారు.“నేటి పౌరులే రేపటి నాయకులు” అని పేర్కొంటూ, యువత అంతా కూడా బీఆర్ఎస్ పార్టీలో చేరి పార్టీ అభివృద్ధికి భాగస్వాములు కావాలని బొల్లం మల్లయ్య యాదవ్ పిలుపునిచ్చారు.

# మల్కాజ్గిరి సిపిగా బాధ్యతలు అవినాష్ మహంతి ఐపీఎస్...

యాదాద్రి భువనగిరి జోన్ జిల్లా ఎస్పీగా భాధ్యతలు స్వీకరించిన అక్షాంశ్ యాదవ్ ఐపిఎస్.

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి రాచకొండ: - తాజాగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీగా అక్షాంశ్ యాదవ్ మంగళవారం భాధ్యతలు స్వీకరించారు. అదేవిధంగా మల్కాజ్గిరి సిపిగా అవినాష్ మహంతి బాధ్యతలు స్వీకరించారు.ఇన్ని రోజులు రాచకొండ కమీషనరేట్ పరిధిలో ఉన్న యాదాద్రి భువనగిరి జోన్ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేకంగా యాదాద్రి భువనగిరి జిల్లాగా ఏర్పాటు అయింది. ఈ మేరకు ఇప్పటి వరకు డీసీపీగా భాధ్యతలు నిర్వర్తించిన అక్షాంశ్ యాదవ్ ఎస్పీగా భాధ్యతలను స్వీకరించారు.



మల్కాజిగిరి సిపిగా బాధ్యతలు స్వీకరించిన అవినాష్ మహంతి ఐపిఎస్



యాదాద్రి భువనగిరి జోన్ జిల్లా ఎస్పీగా భాధ్యతలు స్వీకరించిన అక్షాంశ్ యాదవ్ ఐపిఎస్




# విజయ్ హజారే ట్రోఫీ వేదిక వద్ద బుమ్రా..




టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా విజయ్ హజారే ట్రోఫీ మ్యాచ్ జరుగుతున్న చోట నెట్స్‌లో కనిపించడం క్రికెట్ వర్గాల్లో ఆసక్తి రేపుతోంది. టీ 20 ప్రపంచకప్ 2026 లక్ష్యంగా అతడి ఫిట్‌నెస్‌పై జట్టు యాజమాన్యం ప్రత్యేక దృష్టి సారించింది. న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు విశ్రాంతి ఇచ్చి, టీ 20 సిరీస్‌కు ఎంపిక చేయడం అతడి సన్నాహాల్లో భాగమేనని తెలుస్తోంది. బుమ్రా ఇప్పటి వరకు 83 టీ20 మ్యాచ్‌ల్లో 103 వికెట్లు సాధించాడు. టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా విజయ్ హజారే ట్రోఫీ మ్యాచ్ జరుగుతున్న వేదిక వద్ద అనూహ్యంగా నెట్స్‌లో కనిపించాడు. టీ20 ప్రపంచకప్ 2026 సమీపిస్తున్న నేపథ్యంలో అతడి ఫిట్‌నెస్‌పై జట్టు యాజమాన్యం ప్రత్యేక దృష్టి పెట్టిన తరుణంలో, ఈ పరిణామం క్రికెట్ వర్గాల్లో ఆసక్తిని రేపుతోంది. గుజరాత్ కాలేజ్ గ్రౌండ్‌లో తమిళనాడు - కర్ణాటక జట్ల మధ్య విజయ్ హజారే ట్రోఫీ 2025ఉ26 మ్యాచ్ జరుగుతుండగా, బుమ్రా అక్కడికి వచ్చి నెట్స్‌లో ప్రాక్టీస్ చేశాడని స్పోర్ట్‌స్టార్ నివేదించింది. ముందుగా వార్మ్ అప్ పూర్తి చేసిన అనంతరం అతడు చిన్న రన్-అప్‌తో బౌలింగ్ ప్రారంభించి, క్రమంగా తన సహజ రన్-అప్‌కు మారాడు. అయితే పూర్తి వేగంతో బౌలింగ్ చేయలేదని సమాచారం. ఇటీవల బుమ్రా ఫిట్‌నెస్‌పై కొంత ఆందోళన వ్యక్తమవుతున్న నేపథ్యంలో, జట్టు మేనేజ్‌మెంట్ అతడి వర్క్‌లోడ్‌ను జాగ్రత్తగా పర్యవేక్షిస్తోంది. న్యూజిలాండ్‌తో జరగనున్న మూడు వన్డేల సిరీస్‌కు బుమ్రాకు విశ్రాంతి ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు మాత్రం అతడిని భారత జట్టులోకి ఎంపిక చేశారు. టీ20 ప్రపంచకప్‌కు ముందు జరిగే ఈ మ్యాచ్‌లను బుమ్రా సన్నాహకాల్లో భాగంగా పరిగణిస్తున్నారు.టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో బుమ్రా భారత జట్టుకు ఎప్పుడూ గేమ్ ఛేంజర్‌గా నిలుస్తున్నాడు. ఒక ఎండ్‌ను పూర్తిగా కట్టడి చేస్తూ, ప్రత్యర్థి జట్టుపై ఒత్తిడి పెంచడం అతడి ప్రత్యేకత. ఇప్పటివరకు అతడు 83 టీ20 మ్యాచ్‌ల్లో 103 వికెట్లు సాధించి, 18.17 సగటు, 6.39 ఎకానమీతో అద్భుత రికార్డు కొనసాగిస్తున్నాడు.ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2024లో భారత్ విజేతగా నిలవడంలో బుమ్రా కీలక పాత్ర పోషించాడు. ఆ టోర్నమెంట్‌లో ఎనిమిది మ్యాచ్‌ల్లో 15 వికెట్లు తీసిన అతడికి ప్లేయర్ ఆఫ్ ద టోర్నమెంట్ అవార్డు దక్కింది. టెస్ట్ క్రికెట్‌లో 52 మ్యాచ్‌ల్లో 234 వికెట్లు సాధించిన బుమ్రా, 16 సార్లు ఐదు వికెట్లు పడగొట్టాడు. ఈ విజయాల్లో ఎక్కువ భాగం ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా వంటి బలమైన జట్లపై రావడం విశేషం.వన్డే క్రికెట్‌లోనూ బుమ్రా ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది. 89 మ్యాచ్‌ల్లో 149 వికెట్లు తీసి, 23.55 సగటు, 4.59 ఎకానమీతో నిలకడగా రాణిస్తున్నాడు. ×జజ వన్డే ప్రపంచకప్ 2023లో భారత్ ఫైనల్‌కి చేరడంలో అతడు కీలకంగా వ్యవహరించి, మొత్తం 20 వికెట్లు సాధించాడు. విజయ్ హజారే ట్రోఫీ వేదిక వద్ద బుమ్రా నెట్స్‌లో కనిపించడం, అతడు రాబోయే కీలక సిరీస్‌లు, టీ20 ప్రపంచకప్ 2026కు పూర్తి స్థాయిలో సిద్ధమవుతున్నాడనే సంకేతంగా భావిస్తున్నారు.

# విరాట్ కోహ్లి కీలక నిర్ణయం...!



న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు ముందు విరాట్ కోహ్లీ కీలక నిర్ణయం తీసుకున్నాడు. విజయ్ హజారే ట్రోఫీలో మరో మ్యాచ్ ఆడేందుకు అందుబాటులో ఉంటానని తెలిపాడు. ఇప్పటికే రెండు మ్యాచ్‌ల్లో అద్భుత ప్రదర్శనతో ఫామ్‌లో ఉన్న కోహ్లీ, లిస్ట్ - ఏలో 16 వేల పరుగులు పూర్తి చేసిన వేగవంతమైన ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. భారత్ - న్యూజిలాండ్ మధ్య మూడు వన్డేల సిరీస్ జనవరి 11 నుంచి ప్రారంభం కానుంది. భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి న్యూజిలాండ్‌తో జరిగే వన్డే సిరీస్‌కు ముందు కీలక నిర్ణయం తీసుకున్నాడు. ఢిల్లీ తరఫున విజయ్ హజారే ట్రోఫీలో మరో మ్యాచ్ ఆడేందుకు తాన అందుబాటులో ఉంటున్నట్లు తెలిపాడు. ఈ విషయాన్ని ఢిల్లీ అండ్ డిస్ట్రిక్ట్స్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు రోహన్ జైట్లీ వెల్లడించారు. జనవరి 6న బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ వేదికగా రైల్వేస్‌తో జరిగే మ్యాచ్‌లో కోహ్లీ బరిలోకి దిగనున్నాడు. బీసీసీఐ మార్గదర్శకాల ప్రకారం కేంద్ర కాంట్రాక్ట్ ఉన్న ఆటగాళ్లు కనీసం రెండు విజయ్ హజారే మ్యాచ్‌లు ఆడాల్సి ఉండగా, కోహ్లీ మాత్రం మూడో మ్యాచ్ ఆడాలని నిర్ణయించుకోవడం విశేషం. "ప్రస్తుతానికి విరాట్ ఆడుతున్నాడు. మూడు మ్యాచ్‌లకు తన అందుబాటును అతడు ఇచ్చాడు" అని రోహన్ జైట్లీ తెలిపారు. ఇప్పటికే కోహ్లీ తొలి రెండు మ్యాచ్‌ల్లో అద్భుత ప్రదర్శన చేశాడు. ఒక మ్యాచ్‌లో 131 పరుగులు, మరో మ్యాచ్‌లో 77 పరుగులు చేసి ఫామ్‌లో ఉన్నానని స్పష్టం చేశాడు. ఈ క్రమంలోనే కోహ్లీ మరో అరుదైన ఘనతను కూడా సాధించాడు. 330వ ఇన్నింగ్స్‌లోనే 16,000 లిస్ట్-ఏ పరుగులు పూర్తి చేసిన అత్యంత వేగవంతమైన ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. ఈ రికార్డును గతంలో సచిన్ టెండూల్కర్ 391 ఇన్నింగ్స్‌లో సాధించాడు.న్యూజిలాండ్‌తో జరగనున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌కు భారత జట్టు జనవరి 8 నాటికి వడోదర చేరుకోనుంది. అయితే కోహ్లీ ఒక రోజు ముందే అక్కడికి చేరుకుని ప్రాక్టీస్ చేసే అవకాశాలు ఉన్నట్లు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. జనవరి 11న వడోదర వేదికగా భారత్ ఉ న్యూజిలాండ్ తొలి వన్డే మ్యాచ్ ప్రారంభం కానుంది.ఇక సీనియర్ ప్లేయర్లు హార్దిక్ పాండ్యా, జస్ప్రీత్ బుమ్రాలను వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా ఈ వన్డే సిరీస్‌కు విశ్రాంతి ఇవ్వనున్నారు. ఫిబ్రవరి 7 నుంచి భారత్‌లో ప్రారంభమయ్యే టీ20 ప్రపంచకప్‌లో వీరిద్దరూ కీలక పాత్ర పోషించనున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

# బాలీవుడ్ నటి సంచలన వ్యాఖ్యలు..



టీమిండియా స్టార్ ప్లేయర్ సూర్యకుమార్ యాదవ్‌పై బాలీవుడ్ నటి ఖుషి ముఖర్జీ సంచలన వ్యాఖ్యలు చేసింది. గతంలో సూర్య కుమార్ తనకు తరచూ మెసేజ్‌లు చేసేవాడని చెప్పింది. అయితే ప్రస్తుతం ఇద్దరి మధ్య ఎలాంటి సంభాషణ లేదని.. తనకు ఏ క్రికెటర్‌తో డేటింగ్ చేయాలనే ఆలోచన లేదని స్పష్టం చేసింది. ఈ వ్యాఖ్యలపై సూర్యకుమార్ ఇంకా స్పందించలేదు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి. కాగా, టీ20 వరల్డ్ కప్ 2026కు సూర్య కుమార్ కెప్టెన్‌గా బీసీసీఐ జట్టును ప్రకటించిన విషయం తెలిసిందే. టీమిండియా స్టార్ ప్లేయర్ సూర్యకుమార్ యాదవ్‌పై బాలీవుడ్ నటి ఖుషి ముఖర్జీ సంచలన వ్యాఖ్యలు చేసింది. గతంలో సూర్య కుమార్ తనకు తరచూ మెసేజ్‌లు చేసేవాడని చెప్పింది. అయితే ప్రస్తుతం ఇద్దరి మధ్య ఎలాంటి సంభాషణ లేదని.. తనకు ఏ క్రికెటర్‌తో డేటింగ్ చేయాలనే ఆలోచన లేదని స్పష్టం చేసింది. ఈ వ్యాఖ్యలపై సూర్యకుమార్ ఇంకా స్పందించలేదు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి. కాగా, టీ20 వరల్డ్ కప్ 2026కు సూర్య కుమార్ కెప్టెన్‌గా బీసీసీఐ జట్టును ప్రకటించిన విషయం తెలిసిందే. మరోవైపు, సూర్య కుమార్ యాదవ్ తన భార్య దేవిషా శెట్టితో ఆంధ్రప్రదేశ్‌లోని తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. కాగా, స్కై సతీసమేతంగా శ్రీవారిని దర్శించుకున్న ఫొటోలు సోషల్‌మీడియాలో చక్కర్లు కొడుతుండగానే.. ఖుషి ముఖర్జీ చేసిన ఈ వ్యాఖ్యలు బయటికి రావడం ఆసక్తికరంగా మారింది. కోల్‌కతాలో జన్మించిన ఖుషి ముఖర్జీ.. ఎంటీవీలో వచ్చే స్ప్లిట్స్ విలా (రాజూశ్రీట్రం-జఅశ్రీశ్రీఖ) రియాలిటీ షో ద్వారా పాపులర్ అయింది. లవ్ స్కూల్ 3లో కంటెస్టెంట్‌గా చేసింది. బాల్‌వీర్ రిటర్న్స్‌లో జ్వాలా పారి అనే పాత్ర పోషించింది. అంతేకాకుండా ది సొసైటీ అనే రియాలిటీ షోలో పాల్గొంది. ఖుషి బాలీవుడ్ సినిమాలతో పాటు పలు తెలుగు సినిమాల్లో కూడా నటించింది. నితిన్ సినిమా 'హార్ట్ అటాక్', 'దొంగ ప్రేమ', 'గుర్రం పాపిరెడ్డి', 'శృంగారం', మారియో వంటి తదితర సినిమాల్లో కూడా నటించింది. ఇక అర్బాజ్ ఖాన్ నటిస్తున్న 'మూత్ర విసర్జన్ వర్జిత్ హై' అనే సినిమాలోనూ నటిస్తోంది. ఇంతేకాకుండా ఏక్ సీక్రెట్ క్రైమ్, కస్తూరి, నాదాన్, ఫాదర్‌హుడ్ అనే వెబ్ సిరీస్‌ల్లో నటించింది ఖుషి.

# ఇంగ్లండ్ జట్టు ప్రకటన..



భారత్, శ్రీలంక వేదికగా జరిగే టీ 20 వరల్డ్ కప్ 2026 కోసం ఇంగ్లండ్ జట్టును ప్రకటించింది. గాయం నుంచి కోలుకుంటున్న జోఫ్రా ఆర్చర్‌కు చోటు దక్కింది. ఫాస్ట్ బౌలర్ జోష్ టంగ్‌కు తొలి టీ 20 పిలుపు లభించింది. 2024 జట్టు నుంచి ఎనిమిది మందిని కొనసాగిస్తూ, కొత్త ఆటగాళ్లను చేర్చారు. శ్రీలంక పర్యటన ప్రపంచకప్‌కు సన్నాహకంగా ఉంది. బ్రైడన్ కార్స్‌కు శ్రీలంక సిరీస్‌లో చోటు దక్కినా, టీ20 వరల్డ్‌కప్‌లో మొండిచేయే మిగిలింది. భారత్, శ్రీలంక వేదికగా జరగనున్న ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026 కోసం ఇంగ్లండ్ తమ స్క్వాడ్‌ను ప్రకటించింది. 15 మందితో కూడిన ఈ జట్టులో డేంజరస్ బౌలర్ జోఫ్రా ఆర్చర్‌కు చోటు దక్కింది. వచ్చే నెల శ్రీలంక పర్యటన నేపథ్యంలో వన్డే, టీ20 జట్లతో పాటు టీ20 వరల్డ్ కప్ స్క్వాడ్‌ను కూడా ఇంగ్లండ్ ప్రకటించింది. అయితే, ప్రస్తుతానికి ఆర్చర్ శ్రీలంక పర్యటనకు వెళ్లడం లేదు. ఈ నెల ప్రారంభంలో అడిలైడ్‌లో జరిగిన మూడో యాషెస్ టెస్టులో గాయపడ్డాడు. ప్రస్తుతం ఇంగ్లండ్ మెడికల్ టీమ్ పర్యవేక్షణలో రిహాబిలిటేషన్ కొనసాగిస్తున్న నేపథ్యంలో, అతడిని జాగ్రత్తగా చూసుకోవాలని సెలెక్టర్లు నిర్ణయించారు. అందుకే ప్రపంచకప్ జట్టులో ఉన్నప్పటికీ, శ్రీలంక టూర్‌కు అతడిని ఎంపిక చేయలేదు. ఇదే సమయంలో ఫాస్ట్ బౌలర్ జోష్ టంగ్‌కు తొలి టీ20 అంతర్జాతీయ పిలుపు లభించింది. శ్రీలంక పర్యటనతో పాటు టీ20 ప్రపంచకప్ ప్రొవిజనల్ జట్టులో కూడా టంగ్‌కు చోటు దక్కడం విశేషం. మరోవైపు, బ్రైడన్ కార్స్ శ్రీలంక పర్యటనకు ఎంపికైనా, ప్రపంచకప్ ప్రొవిజనల్ జట్టులో మాత్రం లేదు.

# 10 ఓవర్లలో 123 పరుగులు..



ఐపీఎల్ లో చెన్నై సూపర్ కింగ్స్ కొన్న అమన్ ఖాన్ దేశవాళీ క్రికెట్ లో చెత్త రికార్డుతో వార్తల్లోకి ఎక్కాడు. విజయ్ హజారే ట్రోఫీలో 10 ఓవర్లలో 123 పరుగులు ఇచ్చి లిస్ట్ ఏ క్రికెట్ చరిత్రలోనే అత్యంత ఖరీదైన బౌలింగ్ స్పెల్ నమోదు చేశాడు. జార్ఖండ్ బ్యాటర్లు అతడిని లక్ష్యంగా చేసుకుని భారీగా పరుగులు సాధించారు. 2021లో ముంబై ఇండియన్స్ తరఫున ఐపీఎల్‌లో ఎంట్రీ ఇచ్చిన అమన్ ఖాన్, 2023లో ఢిల్లీ తరఫున ఆడాడు. ఐపీఎల్ మినీ వేలంలో చెన్నై సూపర్ కింగ్స్ ( సీఎస్కే ) తాజాగా రూ.40 లక్షలకు కొనుగోలు చేసిన అన్‌క్యాప్డ్ ఆటగాడు అమన్ ఖాన్ , దేశవాళీ క్రికెట్‌లో ఓ చెత్త రికార్డుతో వార్తల్లో నిలిచాడు. పుదుచ్చేరి కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న అమన్ ఖాన్, విజయ్ హజారే ట్రోఫీ మ్యాచ్‌లో లిస్ట్ ఏ క్రికెట్ చరిత్రలోనే అత్యంత ఖరీదైన బౌలింగ్ స్పెల్ నమోదు చేశాడు. జార్ఖండ్‌తో జరిగిన విజయ్ హజారే ట్రోఫీ మ్యాచ్‌లో అమన్ ఖాన్ 10 ఓవర్లలో మొత్తం 123 పరుగులు సమర్పించుకున్నాడు. దీంతో పురుషుల లిస్ట్ ఏ క్రికెట్ చరిత్రలో ఒకే స్పెల్‌లో అత్యధిక పరుగులు ఇచ్చిన బౌలర్‌గా అతడు రికార్డు నెలకొల్పాడు. ఈ మ్యాచ్‌లో అతడి ఎకానమీ రేట్ 12.3గా నమోదైంది. అమన్ ఖాన్‌తో పాటు మరో ఇద్దరు పుదుచ్చేరి బౌలర్లు 10 ఓవర్లు వేశారు. అయితే జార్ఖండ్ బ్యాటర్లు అమన్ బౌలింగ్‌ను పూర్తిగా లక్ష్యంగా చేసుకుని భారీగా పరుగులు సాధించారు. ఈ మ్యాచ్‌లో జార్ఖండ్ జట్టు బ్యాటింగ్‌లో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. కుమార్ కుషాగ్ర శతకం సాధించగా, అంకుల్ రాయ్ 98 పరుగులతో అద్భుత ప్రదర్శన చేశాడు. వీరి సహకారంతో జార్ఖండ్ జట్టు 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 368 పరుగులు చేసింది. ఈ మ్యాచ్ అహ్మదాబాద్ వేదికగా జరిగింది. 369 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పుదుచ్చేరి జట్టు ఎక్కడా పోటీ ఇవ్వలేకపోయింది. జార్ఖండ్ బౌలర్ల ముందు నిలవలేక, పుదుచ్చేరి జట్టు 41.4 ఓవర్లలో 235 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో జార్ఖండ్ సునాయాస విజయం సాధించింది.ఇంతకుముందు లిస్ట్ ఏ క్రికెట్‌లో అత్యంత ఖరీదైన స్పెల్ రికార్డు అరుణాచల్ ప్రదేశ్ పేసర్ మిబోమ్ మోసు పేరిట ఉండేది. గత నెల బిహార్‌తో జరిగిన మ్యాచ్‌లో అతడు 9 ఓవర్లలో 116 పరుగులు ఇచ్చాడు. అదే మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ 190 పరుగులతో లిస్ట్ ఏ చరిత్రలోనే అతి చిన్న వయస్సులో సెంచరీ చేసిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు.అమన్ ఖాన్ 2021లో ముంబయి తరఫున లిస్ట్ ఏ అరంగేట్రం చేశాడు. అనంతరం పుదుచ్చేరికి మారాడు. ఈ నెల ప్రారంభంలో జరిగిన ఐపీఎల్ 2026 మినీ వేలంలో చెన్నై సూపర్ కింగ్స్ అతడిని రూ.40 లక్షలకు కొనుగోలు చేసింది. సీఎస్కే అమన్ ఖాన్‌కు మూడో ఐపీఎల్ ఫ్రాంచైజీ. 2022లో కోల్‌కతా నైట్ రైడర్స్ తరఫున ఐపీఎల్ అరంగేట్రం చేయగా, 2023లో ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున ప్రాతినిధ్యం వహించాడు. ఇప్పటివరకు అమన్ ఖాన్ రెండు సీజన్లలో మొత్తం 11 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడి ఒక అర్ధ సెంచరీతో 115 పరుగులు చేశాడు. బౌలింగ్‌లో మాత్రం ఇప్పటివరకు ఒక్క వికెట్ కూడా సాధించలేదు.

# రెండు రోజుల్లోనే టెస్ట్ ముగిసినా..



యాషెస్ సిరీస్ 2025-26లో రెండు టెస్టులు.. రెండు రోజుల్లోపే ముగిసిన విషయం తెలిసిందే. దీంతో ఆస్ట్రేలియా పిచ్‌లపై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో రెండు రోజుల్లో మ్యాచ్ ముగిసిన మెల్‌బోర్న్ పిచ్‌ను 'అసంతృప్తికం'గా రేటింగ్ ఇచ్చింది ఐసీసీ. అయితే పెర్త్‌లో కూడా రెండు రోజుల్లో టెస్టు ముగిసిన.. 'వెరీగుడ్'గా ప్రకటించింది. దీంతో ఐసీసీ ఇలా ఎందుకు చేసిందని సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఐసీసీ మార్గదర్శకాల ప్రకారమే పిచ్ రేటింగ్స్ ఇచ్చినట్లు క్రికెట్ నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం ఆస్ట్రేలియా వేదికగా ఇంగ్లాండ్, ఆసీస్ మధ్య జరుగుతున్న యాషెస్ సిరీస్ 2025-26లో రెండు టెస్టులు.. రెండు రోజుల వ్యవధిలోనే ముగిశాయి. పెర్త్‌లో జరిగిన తొలి మ్యాచ్ మొదటి రోజే 19 వికెట్లు పడ్డాయి. దీంతో కేవలం 847 బంతుల్లోనే టెస్ట్ ముగిసింది. మరోవైపు మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో (ఎంసీజీ)లో జరిగిన నాలుగో టెస్ట్‌లో.. పెర్త్ కంటే కేవలం ఐదు బంతులు మాత్రమే ఎక్కువ పడ్డాయి. దీంతో తొలి రోజే 20 వికెట్లు పడ్డాయి. దీంతో ఆస్ట్రేలియా పిచ్‌లపై విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) పిచ్ రేటింగ్స్‌ను అప్డేట్ చేసింది. రెండు వేదికలపై ఒకేలా ఫలితం వచ్చినా.. ఐసీసీ మాత్రం భిన్న నిర్ణయాలు తీసుకుంది. మెల్‌బోర్న్ పిచ్‌ను రెండో వరస్ట్ రేటింగ్ అయిన "అన్‌సాటిస్‌ఫ్యాక్టరీ"గా పేర్కొంది. కానీ పెర్త్ పిచ్‌కు మాత్రం "వెరీగుడ్" అని రేటింగ్ ఇచ్చింది. దీంతో ఐసీసీ ఎందుకిలా చేసిందనే సందేహం కలుగుతోంది. అయితే దీనికి కూడా కారణాలు ఉన్నాయని క్రికెట్ నిపుణులు చెబుతున్నారు. "వెరీగుడ్" పిచ్ అంటే గుడ్ క్యారీ, పరిమితమైన సీమ్ మూమెంట్, మ్యాచ్ ప్రారంభంలో స్థిరమైన బౌన్స్ ఉండాలి. ఇక "అంసతృప్తికరం" పిచ్‌లో ఇవేవీ సరిగా ఉండవు. ఇలాంటి పిచ్ ఎక్కువగా బౌలర్లకు అనుకూలిస్తుంది. స్పిన్ లేదా సీమ్ బౌలింగ్‌లో అయినా.. బౌలర్లకు ఎక్కువగా వికెట్లు తీయడానికి అవకాశం కల్పిస్తుంది. మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్ (ఎంసీజీ) పిచ్.. బౌలర్లకు విపరీతంగా అనుకూలంగా ఉందని.. ఎమిరేట్స్ 'ఐసీసీ ఎలైట్ ప్యానెల్ ఆఫ్ మ్యాచ్ రిఫరీస్' సభ్యుడు జెఫ్ క్రోవ్ వివరించారు. మొదటి రోజు 20 వికెట్లు, రెండో రోజు 16 వికెట్లు పడటం.. ఏ బ్యాటర్ కూడా అర్ధ సెంచరీ సాధించకపోయారన్నారు. ఐసీసీ మార్గదర్శకాల ప్రకారం పిచ్ 'అసంతృప్తికరం' అని రేటింగ్ ఇచ్చినట్లు తెలిపారు. అందుకే ఈ పిచ్‌కు ఒక డీమెరిట్ పాయింట్ ఇచ్చామని జెఫ్ క్రోవ్ అని పేర్కొన్నారు.ఇక పెర్త్ పిచ్ విషయానికొస్తే.. ఈ పిచ్‌పై బౌలర్లతో పాటు బ్యాటర్లు కూడా మంచి ప్రదర్శన చేశారు. ఈ మ్యాచ్‌లో ట్రావిస్ హెడ్ అజేయ సెంచరీతో పాటు రెండు అర్ధ సెంచరీలు నమోదయ్యాయి. ఇంగ్లాండ్ ప్లేయర్ ఓలి పోప్ 46 పరుగులు కూడా చేశాడు. అందుకే ఈ పిచ్ అటు బ్యాటర్లు, ఇటు బౌలర్లకు సమాన అవకాశాలు కల్పించిందని క్రికెట్ నిపుణులు అంటున్నారు. ఇరు జట్ల పేసర్లకు అనుకూలంగా పిచ్ ఉందన్నారు. ఇక ఈ పిచ్ ఫేర్‌గా ఉందని మ్యాచ్ రిఫరీ రంజన్ మడుగల్లే కూడా పేర్కొన్నారు. అందుకే రెండు రోజుల్లో మ్యాచ్ ముగిసినా ఈ పిచ్‌కు వెరీ గుడ్ రేటింగ్ ఇచ్చింది ఐసీసీ.




# భూతద్దాలు పెట్టుకొని వెతుకుతున్నారు..



అక్కినేని వారసుడు అఖిల్ అక్కినేని హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'లెనిన్' ప్రస్తుతం టాలీవుడ్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. సితార ఎంటర్టైన్మెంట్స్, అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్స్ పై ఎస్. నాగవంశీ, అక్కినేని నాగార్జున ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. మురళీ కిషోర్ అబ్బూరి ఈ సినిమాకి దర్శకుడు. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకి సంబంధించి నిర్మాత నాగవంశీ పలు ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. రిలీజ్ డేట్, ఫస్ట్ సింగిల్ అప్డేట్లు అందించారు. 2025 సంవత్సరం అక్కినేని నాగార్జున, నాగచైతన్యలకి బాగానే కలిసొచ్చింది. 'తండేల్' సినిమాతో చైతూ తన కెరీర్ లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ అందుకున్నారు. తొలిసారిగా రూ.100 కోట్ల క్లబ్ లో చేరిపోయారు. 'కుబేర' 'కూలీ' సినిమాలతో నాగ్ ఆకట్టుకున్నారు. ఇవి రెండూ మల్టీస్టారర్స్ అయినప్పటికీ నాగార్జున తన ఉనికిని చాటుకున్నారు. దీంతో వచ్చే ఏడాది అక్కినేని హీరోల నుంచి రాబోయే సినిమాలపై ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా అఖిల్ చేస్తున్న 'లెనిన్' మూవీపై అందరి దృష్టి పడింది. అఖిల్ అక్కినేని హీరోగా నటిస్తున్న సినిమా 'లెనిన్'. మురళీ కిషోర్ అబ్బూరి దర్శకత్వంలో ఈ యాక్షన్ డ్రామా తెరకెక్కుతోంది. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్టైన్మెంట్స్, మనం ఎంటర్ప్రైజెస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, అక్కినేని నాగార్జున సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అభిమానుల్లో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన అఖిల్ ఫస్ట్ లుక్, టైటిల్ గ్లింప్స్ కి అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. తాజాగా నిర్మాత నాగవంశీ ఈ సినిమాకి సంబంధించి ఆసక్తికరమైన విషయాలను షేర్ చేసుకున్నారు. 'అనగనగా ఒక రాజు' మూవీ ప్రమోషన్స్ తో బిజీగా ఉన్న నాగవంశీ.. ఎక్కడికి వెళ్లినా 'లెనిన్' సినిమా గురించి మాట్లాడుతున్నారు. రిలీజ్ తో పాటుగా ఫస్ట్ సింగిల్ అప్డేట్లు ఇస్తున్నారు. సినిమా తప్పకుండా విజయం సాధిస్తుందని, ఈసారి తన అంచనా తప్పదని ధీమాగా చెబుతున్నారు. అక్కినేని నాగార్జున కూడా ఈ సినిమా విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారని, లెనిన్ మిస్ ఫైర్ కాదని తెలిపారు. ముఖ్యంగా అక్కినేని అభిమానులను హ్యాపీగా ఫీలయ్యేలా చేస్తుందని నిర్మాత చెప్పారు. నాగవంశీ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. "లెనిన్ మార్చిలో రిలీజ్ అవుతుంది. ఈ సినిమాతో అక్కినేని ఫ్యాన్స్ డెఫినిట్ గా హ్యాపీగా ఫీల్ అవుతారు. నెక్స్ట్ వీక్ లో ఒక పాట వస్తుంది. అది చూసిన తర్వాత తప్పకుండా అభిమానులు ఆనందపడతారు. నాకు తెలిసి ఈ సినిమా మిస్ ఫైర్ అవ్వదు. నాగార్జున గారు కూడా రెండు భూతద్దాలు పెట్టుకొని తప్పులు వెతుకుతున్నారు. అన్ని విషయాల్లో జాగ్రత్త పడుతున్నారు. మ్యాగ్జిమమ్ ఫుటేజ్ వచ్చేసింది. రెండు మూడు బ్లాకులు చూశాను. సినిమాలోని మంచి ఎలిమెంట్స్ గురించి చెప్పి ఇప్పుడు హైప్ పెంచాలని నేను అనుకోవడం లేదు. ఎందుకంటే 2025లో నేను అలా చెప్పినవి బ్యాక్ ఫైర్ అయ్యాయి. కానీ లెనిన్ వచ్చినప్పుడు కచ్చితంగా డిజప్పాయింట్ అవ్వరు" అని అన్నారు.

# పెళ్లి డేట్ ఫిక్స్...



టాలీవుడ్‌లో ఎన్నేళ్లుగా రూమర్డ్ జంటగా ఉన్న విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న మరోసారి వార్తల్లో నిలిచారు. రహస్య నిశ్చితార్థం జరిగిందన్న ప్రచారంతో పాటు, ఇప్పుడు వీరి పెళ్లి డేట్ ఫిక్స్ అయిందంటూ సోషల్ మీడియాలో కథనాలు వైరల్ అవుతున్నాయి. 2026 ఫిబ్రవరిలో రాజస్థాన్‌లో వివాహం జరగనుందన్న టాక్ నెట్టింట చక్కర్లు కొడుతోంది. అయితే దీనిపై ఈ జంట నుంచి ఇప్పటివరకు అధికారిక ప్రకటన లేదు. దీంతో ఇది నిజమా లేక గాసిప్పేనా అన్న చర్చ నడుస్తోంది. ఈ మధ్య రష్మిక, విజయ్ కొత్త సినిమాలతో బిజీగా ఉన్నారు. కొన్నాళ్లుగా టాలీవుడ్ ఇండస్ట్రీలో రూమర్డ్ జంటగా కొనసాగుతోన్న రష్మిక మందానా , విజయ్ దేవరకొండ ఎట్టకేలకు ఈ ఏడాది నిశ్చితార్థంతో ఒక్కటైన విషయం తెలిసిందే. అయితే రహస్యంగా నిశ్చితార్థం చేసుకున్న ఈ జంట ఆ విషయాన్ని అధికారికంగా ప్రకటించలేదు. 'గీతగోవిందం' సినిమా షూటింగ్ సందర్భంగా ఏర్పడిన పరిచయం కాస్తా ప్రేమగా మారగా మారిందని , అప్పట్నుంచి ప్రేమలో ఉన్నారనే వార్తలు ఎక్కువగా వినిపించాయి. ముఖ్యంగా వీరు ఎక్కడికి వెళ్లినా కలసి వెళ్లడం, వెకేషన్‌లను ఎంజాయ్ చేయడం.. ఒక్కొక్కసారి కలిసి మీడియా కంటపడడం లాంటి ఘటనలో వీరు రిలేషన్లో ఉన్నట్లు అందరూ కన్ఫామ్ చేసుకున్నారు. కానీ ఏ రోజు కూడా ఈ జంట తమ బంధాన్ని ఓపెన్ చేయలేదు. దీనికి తోడు న్యూయార్క్ లో జరిగిన ఇండిపెండెన్స్ వేడుకల్లో కూడా ఈ జంట కలిసి సందడి చేశారు. అయితే అప్పుడు కూడా ఈ జంట తమ బంధాన్ని రివీల్ చేయలేదు. రష్మిక మాత్రం ఎప్పటికప్పుడు హింట్ ఇస్తూ విజయ్ దేవరకొండనే వివాహం చేసుకోబోతున్నాను అంటూ హింట్ ఇచ్చేది. అంతేకాదు మొన్నామధ్య జరిగిన స్టూడెంట్స్ మీటింగ్లో తాను విజయ్ దేవరకొండనే వివాహం చేసుకుంటానని స్పష్టం చేసింది. దీంతో ఈ జంట ఎప్పుడు పెళ్లి చేసుకుంటారు అంటూ గత కొన్ని రోజులుగా వార్తలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఏకంగా పెళ్లి డేట్ కూడా ఫిక్స్ చేస్తూ సోషల్ మీడియాలో వార్తలు వైరల్ చేస్తున్నారు. 2026 ఫిబ్రవరి 26వ తేదీన రష్మిక , విజయ్ దేవరకొండ రాజస్థాన్లోని ఉదయపూర్ ప్యాలెస్ లో వివాహం చేసుకోబోతున్నట్లు సమాచారం. ముఖ్యంగా ఈ వివాహానికి ఇరువురి కుటుంబ సభ్యులు అలాగే సన్నిహితులు మాత్రమే హాజరుకానున్నట్లు తెలుస్తోంది. అయితే ఇది నిజమా? లేక కేవలం ప్రచారమా అన్నది తెలియాల్సి ఉంది. ఏది ఏమైనా విజయ్, రష్మిక కొత్త ఏడాదిలో వివాహ బంధంతో ఒక్కటవుతారని ఫ్యాన్స్ ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. రష్మిక మందానా సినిమా కెరియర్ విషయానికి వస్తే.. ఈ ఏడాది ఏకంగా 5 చిత్రాలతో భారీ విజయాలను తన ఖాతాలో వేసుకొని అత్యధిక కలెక్షన్లు రాబట్టి రికార్డులు క్రియేట్ చేసింది. కొత్త ఏడాదిలో 'మైసా' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. లేడీ ఓరియంటెడ్ చిత్రంగా వస్తున్న ఈ సినిమా నుండి ఇటీవల ఈమె ఫస్ట్ గ్లింప్స్ విడుదల చేశారు. ఇక గత కొంతకాలంగా సరైన సక్సెస్ కోసం ఎదురుచూస్తున్న విజయ్ దేవరకొండ ప్రస్తుతం రౌడీ జనార్ధన అనే సినిమా చేస్తున్నారు. ఈ సినిమా నుండి కూడా ఇటీవల ఫస్ట్ లుక్ పోస్టర్ ను పంచుకున్నారు. విజయ్ దేవరకొండ, రష్మిక మందానా కలిసి రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో ఓ చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే.



# నెటిజన్ అత్యుత్సాహాన్ని వాయించేసిన తమన్..



ప్రభాస్ నటించిన 'ది రాజాసాబ్' సినిమాకి మ్యూజిక్ డైరెక్టర్ తమన్ సంగీతం సమకూరుస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే విడుదలైన పాటలు, ట్రైలర్లకు మంచి స్పందన వస్తోంది. తాజాగా వచ్చిన ట్రైలర్ 2.0కి తమన్ ఇచ్చిన బీజీఎంకి అదిరిపోయే రెస్పాన్స్ వస్తోంది. ఫస్ట్ ట్రైలర్ లో మ్యూజిక్ ని విమర్శించిన అభిమానులు.. సెకండ్ ట్రైలర్ లో తమన్ వర్క్ ని మెచ్చుకుంటున్నారు. ఈ నేపథ్యంలో తమన్ అభిమానులతో సరదాగా సంభాషిస్తూ, వారి ట్వీట్లకు చమత్కారంగా సమాధానాలిస్తున్నారు. టాలీవుడ్ స్టార్ మ్యూజిక్ కంపోజర్స్ లో ఎస్.తమన్ ఒకరు. ప్రస్తుతం పలు క్రేజీ ప్రాజెక్ట్స్ తో బిజీగా ఉన్నారు. ఓవైపు స్టార్ హీరోల సినిమాలకు సంగీతం సమకూరుస్తూనే, మరోపక్క మీడియం రేంజ్ మూవీలకి కూడా మ్యూజిక్ కొడుతున్నారు. ఈ ఏడాది ఆయన్నుంచి గేమ్ చేంజర్, డాకు మహారాజ్, ౹ా+, తెలుసు కదా, అఖండ-2 వంటి ఆల్బమ్స్ వచ్చాయి. ఈ సినిమాలు హిట్టా ఫ్లాపా అనేది పక్కన పెడితే, ఆయన ఇచ్చిన పాటలు మాత్రం సంగీత ప్రియులను బాగానే అలరించాయి. ఈ క్రమంలో ఇప్పుడు ది రాజాసాబ్ సినిమాతో అలరించడానికి రెడీ అయ్యారు తమన్.రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న పాన్ ఇండియా మూవీ 'ది రాజా సాబ్'. హారర్ కామెడీ జానర్ లో ఎవర్ గ్రీన్ మూవీగా నిలిచిపోయేలా తెరకెక్కించడానికి డైరెక్టర్ మారుతి కష్టపడుతున్నారు. భారీ బడ్జెట్ తో హై టెక్నికల్ వ్యాల్యూస్ తో రూపొందిస్తున్నారు. ఈ చిత్రానికి తమన్ సంగీతం సమకూరుస్తున్నారు. ప్రభాస్ సినిమాకి తమన్ మ్యూజిక్ ఇవ్వడం ఇదే తొలిసారి. అందుకే సంగీతం అందరిలో అంచనాలు ఎక్కువ ఉన్నాయి. ఇప్పటికే రిలీజైన రెండు పాటలు, రెండు ట్రైలర్లతో మ్యూజిక్ ఎలా ఉండబోతోందని అభిమానులు ఓ ఐడియాకి వచ్చేశారు. 'ది రాజాసాబ్' నుంచి వచ్చిన ఫస్ట్ సింగిల్ రెబల్ సాబ్ సాంగ్ పై మొదట్లో ట్రోలింగ్ జరిగింది కానీ.. ఆ పాట నెమ్మదిగా జనాలకి ఎక్కేసింది. ఆ తర్వాత వదిలిన సహనా సహనా సాంగ్ ఇన్స్టంట్ చార్ట్ బస్టర్ గా నిలిచింది. లేటెస్టుగా రాజాసాబ్ ట్రైలర్ 2.0 రిలీజ్ అయింది. దీనికి తమన్ ఇచ్చిన ఆర్ఆర్ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. న్యూట్రల్ ఆడియన్స్ రొటీన్ గా ఉందని కామెంట్స్ చేస్తున్నప్పటికీ, రెబల్ ఫ్యాన్స్ మాత్రం బీజీఎం అదిరిపోయిందని అంటున్నారు. సోషల్ మీడియా వేదికగా తమన్ ని ట్యాగ్ చేస్తూ తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. అయితే మ్యూజిక్ ని మెచ్చుకుంటూ అత్యుత్సాహం ప్రదర్శించిన ఓ అభిమానికి, తమన్ దిమ్మతిరిగిపోయే సమాధానమిచ్చారు. "ట్రైలర్ కె ర్యాంప్ అయ్యా మారుతి. ఆ మ్యూజిక్ ఏంట్రా మెంటల్ నా కొలికా" అని ఓ నెటిజన్ ట్వీట్ చేయగా.. దానికి తమన్ స్పందిస్తూ.. "థ్యాంక్స్ రా పిచ్చ నా పకోడా" అని రిప్లై ఇచ్చారు. "ఏం కొట్టావ్ అన్నా అసలు. మా ఫ్యాన్స్ తరపున సారీ. ఇప్పటి వరకూ నిన్ను చాలా మిస్ అండర్స్టాండింగ్ చేసుకున్నాం" అని మరో అభిమాని పోస్ట్ పెట్టగా.. "అన్నది తమ్ముళ్లేగా.. పర్లేదులే" అని బదులిచ్చారు. ది రాజాసాబ్ ట్రైలర్ 2.0 గురించి బాలీవుడ్ ట్రేడ్ అనలిస్ట్ తరణ్ ఆదర్శ్ ట్వీట్ చేస్తూ, తమన్ పేరు ప్రస్తావించలేదు. దీనిపై తమన్ రియాక్ట్ అవుతూ.. "మ్యూజిక్ బై తమన్ ఎస్. ఇది నా ట్విట్టర్ ఐడీ" అంటూ ఘాటుగా స్పందించారు. ఇటీవల జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్ లో తమన్ ని ప్రభాస్ ఆకాశానికి ఎత్తేసిన సంగతి తెలిసిందే. ఈ లెవెల్ లో ఆర్ఆర్ ఇచ్చే మ్యూజిక్ డైరెక్టర్ ఇండియాలోనే లేరని కొనియాడారు. ది రాజాసాబ్ సినిమాని తమన్ చేతిలో పెడుతున్నామని అన్నారు. ఇదే విషయాన్ని ఓ అభిమాని గుర్తు చేస్తూ.. "మేము కూడా నీ చేతిలో పెట్టేశాం" అని పోస్ట్ పెట్టాడు. దీనికి తమన్ స్పందిస్తూ.. "తీసుకొచ్చి చెవుల్లో పెడతాను. ప్రశాంతంగా ఉండు" అని సమాధానమిచ్చారు. రాజాసాబ్ సౌండ్ థియేటర్లలో అద్భుతంగా వినిపిస్తుందని పేర్కొన్నారు. ఇలా తమన్ నెటిజన్ల ట్వీట్లను రీపోస్ట్ చేస్తూ.. వారి కామెంట్లకి రిప్లై పెడుతున్నారు. ఈ పోస్టులు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# రిలీజ్‌కు ముందే రూ.600 కోట్ల డీల్



'పుష్ప 2' ఘన విజయంతో పాన్ ఇండియా స్థాయిలో స్టార్‌డమ్‌ను మరింత పెంచుకున్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ క్రేజ్ ప్రస్తుతం టాప్‌లో ఉంది. ఈ క్రమంలో దర్శకుడు అట్లీతో కలిసి బన్నీ చేస్తున్న భారీ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ డ్రామాపై అంచనాలు భారీగా ఉన్నాయి. తాజాగా ఈ సినిమా డిజిటల్ హక్కుల కోసం నెట్‌ఫ్లిక్స్ రూ.600 కోట్ల వరకు ఆఫర్ చేసిందన్న రూమర్ సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ భారీ బడ్జెట్ మూవీ 2027లో విడుదల కానుందని టాక్. 'పుష్ప 2'తో పాన్ ఇండియా స్థాయిలో తన మార్కెట్‌ను మరింత విస్తరించుకున్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ క్రేజ్ ప్రస్తుతం ఆకాశాన్ని తాకుతోంది. దేశవ్యాప్తంగా మాత్రమే కాదు, విదేశీ మార్కెట్లలో కూడా బన్నీకి వచ్చిన ఆదరణ ఆయన్ని టాప్ స్టార్‌గా నిలబెట్టింది. మాస్ ఇమేజ్, స్టైల్, పెర్ఫార్మెన్స్‌తో పాటు భారీ వసూళ్లు సాధించే స్టార్‌గా అల్లు అర్జున్ పేరు ఇప్పుడు ట్రేడ్ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. 'పుష్ప' సిరీస్ విజయం తర్వాత ఆయన ప్రతి ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు ఏర్పడుతున్నాయి. ఈ నేపథ్యంలో బన్నీ తదుపరి సినిమాలపై జరుగుతున్న చర్చలు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారాయి. ఈ క్రేజ్ మధ్యే కోలీవుడ్ సెన్సేషనల్ దర్శకుడు అట్లీ తో అల్లు అర్జున్ చేస్తున్న సినిమా అభిమానుల్లో ఆసక్తిని రెట్టింపు చేసింది. అట్లీ గతంలో తెరకెక్కించిన భారీ కమర్షియల్ సినిమాల నేపథ్యంతో, బన్నీతో రూపొందిస్తున్న ఈ ప్రాజెక్ట్ ఓ భారీ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్నట్లు సమాచారం. సినిమా అనౌన్స్ అయినప్పటి నుంచే సోషల్ మీడియాలో దీనిపై హైప్ ఆగడం లేదు. సినిమా కథ, బడ్జెట్, క్యాస్టింగ్‌కు సంబంధించిన చిన్న అప్‌డేట్ కూడా క్షణాల్లో వైరల్ అవుతోంది. పాన్ ఇండియా స్థాయిలో, అంతర్జాతీయ మార్కెట్‌ను దృష్టిలో పెట్టుకుని ఈ సినిమాను రూపొందిస్తున్నారని టాక్. ఇక ఈ సినిమాకు సంబంధించి తాజాగా వినిపిస్తున్న ఓటీటీ డీల్ రూమర్లు సినీ వర్గాల్లో సంచలనం సృష్టిస్తున్నాయి. బన్నీఉఅట్లీ మూవీ డిజిటల్ హక్కుల కోసం ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ భారీ మొత్తాన్ని ఆఫర్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. కోలీవుడ్ వర్గాల సమాచారం ప్రకారం, ఈ డీల్ కోసం నెట్‌ఫ్లిక్స్ ఏకంగా రూ.600 కోట్ల వరకు ఆఫర్ చేసినట్లు టాక్ వినిపిస్తోంది. ఒక సినిమా డిజిటల్ రైట్స్‌కు ఇంత భారీ మొత్తం ఆఫర్ చేయడం భారతీయ సినీ చరిత్రలోనే అరుదైన విషయం కావడంతో ఈ వార్తకు విస్తృత ప్రచారం లభిస్తోంది. అయితే, దీనిపై మేకర్స్ నుంచి ఇప్పటివరకు అధికారిక ప్రకటన రాలేదు. సుమారు రూ.1000 కోట్ల భారీ బడ్జెట్‌తో సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ నిర్మిస్తున్న సినిమాలో విజువల్ ఎఫెక్ట్స్, టెక్నికల్ స్టాండర్డ్స్ విషయంలో రాజీ లేకుండా హాలీవుడ్ టెక్నీషియన్లతో పని చేస్తున్నారు. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో అల్లు అర్జున్ సరసన దీపికా పదుకొణె కథానాయికగా నటిస్తుండగా, రష్మిక మందానా, మృణాల్ ఠాకూర్, జాన్వీ కపూర్ వంటి టాప్ హీరోయిన్లు కీలక పాత్రల్లో కనిపించనున్నారనే వార్తలు కూడా వినిపిస్తున్నాయి. ఇందులో బన్నీ మూడు విభిన్న పాత్రల్లో కనిపిస్తారనే టాక్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతోంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా 2026 నాటికి చిత్రీకరణ పూర్తి చేసుకుని, 2027 వేసవి కానుకగా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. యాక్షన్, ఎమోషన్, సోషల్ టచ్ ఉన్న కథతో అట్లీ, అల్లు అర్జున్‌ను ఇప్పటివరకు చూడని కొత్త అవతారంలో చూపించనున్నాడనే అంచనాలు ఉన్నాయి. ఇక అట్లీ సినిమాతో పాటు అల్లు అర్జున్ తదుపరి ప్రాజెక్ట్‌పై కూడా ఇండస్ట్రీలో ఆసక్తికర చర్చ నడుస్తోంది. అట్లీ తర్వాత బన్నీ ఎవరితో సినిమా చేస్తారు అన్న అంశంపై రోజుకో కొత్త పేరు వినిపిస్తోంది. తెలుగు, తమిళ, మలయాళ ఇండస్ట్రీలకు చెందిన పలువురు ప్రముఖ దర్శకులతో అల్లు అర్జున్ కథా చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. స్టోరీ, స్కేల్, కొత్తదనం అన్న అంశాలపై చాలా జాగ్రత్తగా నిర్ణయం తీసుకుంటున్న బన్నీ, సరైన కథ దొరికిన తర్వాతే అధికారిక ప్రకటన చేయాలనుకుంటున్నారని టాక్. కొత్త ఏడాది ప్రారంభంలోనే అల్లు అర్జున్ తన నెక్స్ట్ ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేసే అవకాశం ఉందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jaganannа colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com